# NSS in NEWS



# NSS UNIT

## PRAGATI ENGINEERING COLLEGE

## (Autonomous)

**1-378, ADB Road, Surampalem – 533 437, Near Peddapuram, E.G. Dist., (A.P.)**

ఆంధ్రప్రభ

# ప్రగతిలో రక్తదాన శిబిరం

**గండేపల్లి, ప్రభన్యూస్ :**

గండేపల్లి మండలం ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం, పెద్దాపురం మట్టే నాగమణి ఆదినారాయణ మెమోరియల్ రోటరీ బ్లడ్ సెంటర్ సంయుక్త నిర్వహణలో రక్తదాన శిబిరం నిర్వహించారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వర్షేశ్వరి ఈ శిబిరాన్ని పర్యవేక్షించారు. ప్రగతి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ పరుచూరి కృష్ణారావు మాట్లాడుతూ తమ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం నిర్వహిస్తున్న రక్తదాన శిబిరానికి బ్లడ్ సెంటర్ అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలియజేసి, భవిష్యత్తులో చేపట్టే వివిధ సామాజిక కార్యక్రమాలకు తమ వంతు సహాయం అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైద్య బృందం 145 మందికి ప్రాథమిక పరీక్షలు నిర్వహించిన,అనంతరం 127 మంది విద్యార్థులు అధ్యాపకులు సిబ్బంది నుండి రక్తాన్ని సేకరించారని కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంవీ హరినాథ్ బాబు, ఎం సతీష్, ఎన్ శంభు ప్రసాద్, జి నరేష్, వివిధ విభాగాధిపతులు, సీనియర్ అధ్యాపకులు, కళాశాలసిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.




# ప్రతీ ఒక్కరు రక్తదానం చేయాలి

- కళాశాల చైర్మన్ డాక్టర్ పరుచూరి కృష్ణారావు - ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో రక్తదాన శిబిరం






**పెద్దాపురం / గండేపల్లి, పెన్ పవర్, డిసెంబర్ 03 :**

సాంకేతిక పరిజ్ఞానం ఎంత అభివృద్ధి చెందినా మనిషి స్వతహాగా తయారు చేయలేని వాటిల్లో రక్తం అతి ప్రధానమైనదని ప్రగతి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ పరుచూరి కృష్ణారావు అన్నారు. కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం, రోటరాక్ట్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో గండేపల్లి మండలం సూరంపాలెం ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. కాకినాడ జీజీహెచ్ బ్లడ్ బ్యాంక్ యూనిట్ ఇంచార్జ్ డాక్టర్ డి. శారదాదేవి పర్యవేక్షణలో పాల్గొన్న వైద్య బృందం 100 మందికి ప్రాథమిక పరీక్షలు నిర్వహించిన అనంతరం 73 మంది విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది నుంచి రక్తం సేకరించారు. కళాశాల చైర్మన్ డాక్టర్ పరుచూరి కృష్ణారావు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉన్న 135 కోట్ల మందిలో అత్యవసర పరిస్థితుల్లో ఏటా ఐదు కోట్ల యూనిట్ల రక్తం అవసరమవుతుందని, అయితే రక్తదాతల నుంచి లభించేది మాత్రం సుమారు 50లక్షల యూనిట్లు మాత్రమేనన్నారు. దేశంలో ప్రతీరోజు దాదాపు 12వేల మంది రక్త కొరతతో చనిపోతున్నారని తెలిపారు. కొన్ని సంవత్సరాలుగా రక్తదానంపై అవగాహన కార్యక్రమాలు పెరిగినప్పటికీ రక్తదాతల నుంచి స్పందన లేక అవసరాలను తీర్చడానికి చాలడం లేదన్నారు. ప్రమాదాలు, అనారోగ్య పరిస్థితులు, శస్త్ర చికిత్సలు, దీర్ఘకాలిక రోగాలతో ఇబ్బందులు పడుతున్న వారికి రక్తం అధికంగా అవసరమవుతుందన్నారు. తలసేమియా వంటి వ్యాధులతో బాధపడుతున్న వారికి జీవితాంతం రక్తం ఎక్కించాల్సిందేనన్నారు. రక్తదానం పై కొంతమందిలో అపోహల వల్ల అవసరమైన స్థాయిలో రక్తదాతలు ముందుకు రావడం లేదని 18ఏళ్లు నిండి 12.5 హిమోగ్లోబిన్ స్థాయితో 45 నుంచి 50కిలోల బరువున్న ప్రతీ ఆరోగ్యకరమైన వ్యక్తి రక్తదానానికి అరులన్నారు. ఒక్కొక్క వ్యక్తి 65సంవత్సరాలు వయస్సు నిండే వరకు రక్త దానం చేయవచ్చని ఆరోగ్య నిపుణులు నిర్ధారించారన్నారు. షుగర్, హెచ్ఐవీ, హెపటైటీస్, క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులు లేని వారు స్వచ్ఛందంగా రక్తదానానికి ముందుకు రావాలని, తరచు రక్తదానం చేసే వారికి గుండెపోటు, క్యాన్సర్ వంటి జబ్బులు దరిచేరవని మెడికల్ సర్వేలు వెల్లడించాయన్నారు. తమ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం నిర్వహిస్తున్న ఈ రక్తదాన శిబిరానికి రోటరాక్ట్ క్లబ్ అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ భవిష్యత్తులో చేపట్టే వివిధ సామాజిక కార్యక్రమాలకు తమ వంతు సహాయం అందిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరక్టర్ మేనేజ్ మెంట్ ఎం.వి. హరనాథబాబు, వైస్ ప్రెసిడెంట్ ఎం. సతీష్, డైరక్టర్ డాక్టర్ ఎస్. శంభుప్రసాద్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సత్యనారాయణ, వైస్ ప్రిన్సిపాల్ జీ. నరేష్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పి. రాజశేఖర ఫణీంద్ర, ఈవెంట్ కోఆర్డినేటర్లు వై. విజయకుమార్, వై. శివతేజసార్య, ఆర్. బాలసాయి సుందర్, శ్రీరామ్ దీపక్, తదితరులు పాల్గొన్నారు.


పెన్ పవర్
epaperpenpower.in
04 Dec 2022 - Page 3




సూరంపాలెంలో ర్యాలీ నిర్వహిస్తున్న ప్రగతి కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

# ప్రగతి కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ర్యాలీ

**ప్రజాశక్తి - గండేపల్లి**

మండలం సూరంపాలెం ప్రగతి ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థుల సేవా శిబిరం సూరంపాలెం గ్రామంలో మంగళవారం రెండవ రోజు పంచాయతీ కార్యాలయం వద్ద ప్రగతి కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పి.రాజశేఖర్ ఫణీంద్ర, వెంకట రమణల అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. రెండవ రోజు కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ర్యాలీ నిర్వహించి గ్రామ ప్రజలకి మొక్కల పెంపకం ప్రాముఖ్యత, అగ్ని ప్రమా[...] నివారణ, విద్యా ప్రాముఖ్యతపై గ్రామ ప్రజలకి అవగాహన కల్పించారు. ఆరు రోజుల పాటు కొ[...] సాగే ఈ శిబిరం ఈ నెల 20న ముగుస్తుంది. కా[...] క్రమంలో కళాశాల ఎస్.ఎస్.ఎస్. విభాగం కోఆ[...] నేటర్లు, విద్యార్థులు శ్రీ వీరవంశీ, సంతోషి, గణే[...] వంశీ విశ్వనాథ్, సుమంత్, వాలంటీర్లు పాల్గొన్నారు

# ప్రగతి ఎన్ఎస్ఎస్ సేవా శిబిరం



**గండేపల్లి, మార్చి 19 (ప్రభాతవార్త):** గండేపల్లి మండలం సూరంపాలెం ప్రగతి ఇంజినీరింగ్ కళాశాల ఎన్.ఎస్.ఎస్ విద్యార్థుల సేవా శిబిరం సూరంపాలెం గ్రామంలో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. కళాశాల ఛైర్మన్ డా.పరుచూరి కృష్ణారావు, ప్రగతి కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పి.రాజశేఖర్ ఫణీంద్ర, ఫణి భాస్కర్, ప్రగతి ఇంజనీరింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ నరేష్ సూరంపాలెం పోశిన బాబురావు,కుంచే చినబాబులు డ్రాయింగ్ కాంపిటీషన్, ఆటల పోటీలలో గెలిచిన ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్.ఎస్.ఎస్. విభాగం కోఆర్డినేటర్లు, విద్యార్థులు వంశీ విశ్వనాథ్, సంతోషి, వీర వంశీ, ఆకెళ్ళ, సుమంత్, ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# మూడోరోజు ఎన్ఎస్ఎస్ సేవా శిబిరం

ప్రజాశక్తి - గండేపల్లి

సూరంపాలెంలో బుధవారం మూడవరోజు పంచాయతీ కార్యాలయం వద్ద ప్రగతి కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పి.రాజశేఖర్ ఫణీంద్ర, కె.వి.దుర్గ ప్రసాద్‌ల అధ్యక్షతన ఎన్ఎస్ఎస్ విద్యార్థులు స్వచ్ఛ భారత్‌లో భాగంగా గ్రామంలో, ప్రాథమిక పాఠశాల పరిసరాలను శుభ్రం చేశారు. అనంతరం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు డ్రాయింగ్ పోటీ నిర్వహించారు. కళాశాల ఎన్.ఎస్.ఎస్. విభాగం కోఆర్డినేటర్లు, విద్యార్థులు శ్రీ అభినందన్ వర్మ, సంతోషి, వంశీ, సతీష్, సుమంత్ పాల్గొన్నారు.

# 'ప్రగతి' ఆధ్వర్యంలో విద్యార్థులకు పోటీలు



విద్యార్థులతో ప్రగతి కళాశాల సిబ్బంది

**గండేపల్లి:** సూరంపాలెం ప్రగతి ఇంజినీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో గురువారం స్థానిక జెడ్పీ స్కూల్ విద్యార్థులకు పోటీలు నిర్వహించినట్టు ఛైర్మన్ పరుచూరి కృష్ణారావు తెలిపారు. 'జన్మభూమి-మా ఊరు' కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. పోటీలు అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు.

## సాక్షి

### ప్రగతి కళాశాలలో ఎన్ఎస్ఎస్ డే




కార్యక్రమంలో పాల్గొన్న ప్రగతి కళాశాల విద్యార్థులు, సిబ్బంది

గండేపల్లి: సూరంపాలెం ప్రగతి ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం ఎన్ఎస్ఎస్ డే వేడుక నిర్వహించినట్టు కళాశాల డైరెక్టర్ ఎంవీ హరనాథ్‌బాబు తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్‌ను స్థాపించిన డాక్టర్ వీకేఆర్‌వీ రావు గురించి వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నృత్యం, పాటల పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ ఎం.సతీష్, కె.సత్యనారాయణ, డైరెక్టర్ జి.నరేష్, ప్రిన్సిపాల్ రాజశేఖర్ ఫణీంద్ర, ఫణి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

25/09/2024 | Kakinada(Kakinada District) | Page : 8
Source : https://epaper.sakshi.com/

## విశాలాంధ్ర

### ప్రగతి కళాశాలలో ఎన్ఎస్ఎస్ డే వేడుకలు




విశాలాంధ్ర - గండేపల్లి : మండలంలో సూరంపాలెం ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలోఎన్ఎస్ఎస్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. అధికారంగా 24 సెప్టెంబర్ 1969, ది బర్త్ సెంటనరీ ఇయర్ ఆఫ్ ఫాదర్ ఆఫ్ ది నేషన్ సందర్భంగా కళాశాలలో ఎన్ఎస్ఎస్‌డేని నిర్వహించారు. ఎన్ఎస్ఎస్‌ని స్థాపించిన డాక్టర్ వికేఆర్‌వి రావుని గుర్తు చేసుకుంటూ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్స్ ఈవెంట్ ఆర్గనైజ్ నిర్వహించారు. ఈవెంట్లో ఎన్ఎస్ఎస్ గురించి పదవి విధాలుగా మాట్లాడారు. పోటీలను కూడా నిర్వహించారు. గెలిచిన వారికి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఎంవి హరినాథ్ బాబు, వైస్ ప్రెసిడెంట్ ఎం సతీష్, కే సత్యనారాయణ, జి నరేష్, రాజశేఖర్ ఫణీంద్ర, ఫణి భాస్కర్ , విద్యార్థులు పాల్గొన్నారు.

Date: 25/09/2024, Edition: 100(East Godavari), Page: 6
Source : https://epaper.visalaandhra.com/

NETI KARYAKARTHA WEEKLY RNI No. APTEL/2002/6690
నేటి కార్యకర్త సమాజ హితుడు వారపత్రిక
Friday 27th September 2024 RNI: APTEL/2002/6690 website: NK NEWS

### ప్రెస్ నోట్ ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో" రక్తదాన శిబిరం"

నేటి కార్యకర్త ప్రతినిధి|



ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో
రక్తదానం నిర్వహిస్తున్న దృశ్యం

28 Sep 2024
JYOTHI UTTARANDRA

### ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో "రక్తదాన శిబిరం"ఏర్పాటు

రక్త దాన శిబిరాల లో సేకరించిన రక్తం అత్యవసర ప్రాణం కాపాడేందుకు తోడ్పడుతుంది...

ప్రగతి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పి కృష్ణారావు

జగ్గంపేట, జ్యోతి న్యూస్:

గండేపల్లి మండలం సూరంపాలెం ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం కళాశాల ఎన్.ఎస్.ఎస్. విభాగం, ప్రగతి ఎలక్ట్రికల్, కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగం, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, కాకినాడ వారి సంయుక్త ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. డా డి. రామ ప్రసాద్,ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంక్ ఆఫీసర్ వారి పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ప్రగతి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డా పి. కృష్ణారావు మాట్లాడుతూ, తమ కళాశాల ఎన్.ఎస్.ఎస్. విభాగం నిర్వహిస్తున్న రక్తదాన



శిబిరానికి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, కాకినాడ వారు అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, భవిష్యత్తులో చేపట్టే వివిధ సామాజిక కార్యక్రమాలకు తమ వంతు సహాయం అందిస్తామని పేర్కొన్నారు. తమ కళాశాల ఎన్.ఎస్.ఎస్. విభాగం వారు ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న రక్తదాన శిబిరాల వల్ల వివిధ లబ్దిదారులకు ప్రయోజనం చేకూరుతోందని, అత్యవసర పరిస్థితులలోనూ ఈ కార్యక్రమం ద్వారా సేకరించిన రక్తం వారిని ఆదుకుంటుందని ఈ కార్యక్రమంలో పాల్గొన్న కళాశాల డైరెక్టర్ డా కె. సత్యనారాయణ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైద్య బృందం 95 మంది విద్యార్థులకు, అధ్యాపకులకు మరియు సిబ్బందికి ప్రాథమిక పరీక్షలు నిర్వహించి 52 మంది నుండి రక్తమును సేకరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ శ్రీ ఎం. వి. హరనాథబాబు, వైస్ ప్రెసిడెంట్ శ్రీ ఎం.సతీష్, డైరెక్టర్ డా కె.సత్యనారాయణ, ప్రిన్సిపాల్ డా జి. నరేష్, వివిధ విభాగాధిపతులు, సీనియర్ అధ్యాపకులు- సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.